మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 92 | ఆదివారం 16 మార్చి 2025 | బుధవారం 2 ఏప్రిల్ 2025 | వెల : 2-00


## మా పింఛన్ల ముందు
# ఆ బటన్లెంత



**పంపిణీ తొలిరోజే 98 శాతం మందికి లబ్ధి**
**ప్రజలే ఫస్ట్.. ఆ తర్వాతే మిగిలినవన్నీ**
**2029 కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యం**
**తలసరి ఆదాయం 5.2 లక్షలకు చేరుస్తా**
**పీ4ను విమర్శిస్తే సహించేది లేదు**
**జూన్ చివరికల్లా భారీగా టీచర్ పోస్టుల భర్తీ**
**సంకల్పమున్నా ఒక్క రోజులో అన్నీకావు**
**బాపట్ల జిల్లా కొత్తగొల్లపాలెంలో పింఛన్ల పంపిణీ**
**పీ 4 కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు**
**రాష్ట్రాన్ని పునర్నిర్మించేవరకు విశ్రమించను: సీఎం**

**స్వర్ణసాగరం బాపట్ల**

కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు  అన్నారు. బాపట్ల జిల్లాలో పర్యటించిన సీఎం.. చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. 'గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్' అని చెప్పుకొచ్చారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. - మిగతా3లో



## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో
# వైఎస్ జగన్ భేటీ

- పార్టీ కోసం పని చేసిన నేతలతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం
- పార్టీ విజయానికి సహకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను వైఎస్ జగన్ స్వయంగా కలవనున్నారు.
- వారిందరికీ అభినందనలు తెలపనున్నారు వైఎస్ జగన్.

**స్వర్ణసాగరం తాడేపల్లి**

రాష్ట్రంలోఇటీవల జరిగిన ఎంపీపీ, జడ్పీ ఉప ఎన్నికల్లో  పార్టీ కోసం పని చేసిన నేతలతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. పార్టీ విజయానికి సహకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను వైఎస్ జగన్ స్వయంగా కలవనున్నారు. వీరితో రేపు(బుధవారం) ప్రత్యేకంగా సమావేశమై.. వారిందరికీ అభినందనలు - మిగతా3లో



## రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు

- సీఎం యోగి ఆదిత్యనాథ్
- భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు
- ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాధ్యత
- రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదు
- వ్యక్తిగతంగా తాను ఒక సాధువు
- రాజకీయాల్లో టైం ఫ్రేమ్ ఏమీ లేదు

# స్మార్ట్ రేషన్ కార్డులు



- ఏటీఎం కార్డు సైజులో పంపిణీ..
- క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లు
- ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిన వెంటనే పాత వాటి స్థానంలో కొత్తవి
- కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు,
- స్ప్లిట్ కార్డుల ఆప్షన్లకు అవకాశం
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలు,
- హాస్టళ్లకు సన్నబియ్యం
- ఈ రబీలో 10 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- మంత్రి నాదెండ్ల

**స్వర్ణసాగరం అమరావతి**

ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని - మిగతా3లో



## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

- ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం
- వారం రోజుల్లో రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు
- 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభం



## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్


- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన బీజేపీ
- బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ
- వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు
- బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది

# ఏప్రిల్ 06న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

## ఏప్రిల్ 07న శ్రీరామపట్టాభిషేకం

**స్వర్ణసాగరం తిరుమల ఏప్రిల్ 1**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 06వ తేదీన శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.  ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం చేస్తారు.  కాగా సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరగనుంది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఏప్రిల్ 07న శ్రీ రామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని, రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించనున్నారు.



# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

**ఖట్మాండూ :** ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖఠ్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శు క్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు



దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకు న్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండే వారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొ దలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివ రకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

# రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు

**న్యూఢిల్లీ:** రాజకీయాలు తనకు ఫుల్ టైం జాబ్ కాదు అని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తానొక సాధువును మాత్రమే అన్నారు. భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు. పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యక్తిగత అంశాలను ఆయన వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాద్యత అని, తమ పార్టీ తనకు ఆ బాధ్యత అప్పగించినట్లు చెప్పారు. ప్రధాని సామర్థ్యం ఉన్న వ్యక్తి అని మద్దతు వస్తున్న నేపథ్యంలో ఆ ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదన్నారు. వ్యక్తిగతంగా తాను ఒక సాధువునన్నా రు. రాజకీయాల్లో ఎన్నాళ్లు ఉంటారన్న ప్రశ్నకు బదులిస్తూ.. దీనికి కూడా టైం ఫ్రేమ్ ఏమీ లేదన్నారు. రాజకీయం, మతం అంశాలను వివరిస్తూ.. మతాన్ని ఓ ప్రదేశానికి పరిమితి చేశారని, రాజకీయాలను కొంత మంది చేతుల్లోకి వదిలేశారని, ఇక్కడే సమస్య ఉత్పన్నం అవుతోందని సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తే, దాని వల్ల సమస్యలు ఉత్పన్నం



అవుతాయని, అందరి మంచి కోసం రాజకీయం చేస్తే, దాని వల్ల సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయన్నారు. ఒకవేళ స్వప్రయోజనాల కోసం మతాన్ని వాడుకుంటే, అప్పుడు అది కొత్త సవాళ్లను సృష్టిస్తుందని, ఒకవేళ ఎవరైనా ఉన్నత ఆశయాలకు అంకితం అయితే, అప్పుడు ప్రగతి ద్వారాలు తెరుచుకుంటాయన్నారు. భారతీయ సంప్రదాయంలో మతానికి, స్వప్రయోజనానికి సంబంధం లేదన్నారు. భారతీయ తత్వ బోధనలో మతాన్ని స్వప్రయోజనాలతో లింక్ చేయలేదన్నారు. భారతీయ మతతత్వం రెండు అంశాలను బోధిస్తుందన్నారు. ప్రాపంచిక జీవనంలో ప్రగతితో పాటు ఆధ్యాత్మిక విముక్తి కల్పిస్తుందన్నారు. రెండు విధానాల్లోనూ సేవాభావం ఉందన్నారు. కానీ రాజకీయాలతో మాత్రం కేవలం సేవా శక్తిని చాటవచ్చు అని యోగి తెలిపారు. మతప రమైన వ్యక్తిగా ఉంటారా లేక రాజకీయవేత్తగా భావిస్తారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. తాను ఒక పౌరుడిగా పనిచేస్తు న్నానని, తనకు తాను ప్రత్యేకమైన వ్యక్తిగా భావించకోవడం లేదన్నారు. ఒక పౌరుడిగా తనకు రాజ్యాంగ బాధ్యతలు ముందుంటా యన్నారు.

తనకు దేశమే ముఖ్యమన్నారు. దేశం సురక్షితంగా ఉంటే, అప్పుడు మతం సేఫ్‌గా ఉంటుందని, మతం భద్రంగా ఉంటే, అది సంక్షేమానికి దారి తీస్తుందని సీఎం యోగి వెల్లడించారు. వందేళ్ల వారసత్వానికి ప్రతీకగా నిలవాలనుకుం టున్నారా అని అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ.. పేరు కోసం పనిచేయడం లేదని, తాను చేసే పనులు గుర్తుండిపోవాల న్నారు. పేర్లతో ఐడెంటిటీ కాదు, పనితో ఐడెంటిటీ ఉండాలని ఆదిత్యనాథ్ తెలిపారు.

## కథువాలో కూంబింగ్ ఆపరేషన్.. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని కథువాలో కూంబింగ్ ఆపరేషన్ జరుగుతున్నది. ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నారు. ముగ్గురు మిలిటెంట్లు.. పంజతీర్థ-బరోటా ప్రాంతంలో దాక్కున్నట్లు తేలింది. దీంతో వారి కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఫైరింగ్ జరుగుతోంది. మార్చి 31వ తేదీన కథువాలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ తర్వాత ఇవాళ పలు భద్రతా దళాలు.. కథువా అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నది. మార్చి 23వ తేదీన అంతర్జాతీయ సరిహద్దు వద్ద ఉన్న నర్సరీలో ముగ్గురు ఉగ్రవాదులు ఎదురుపడ్డారు. అయితే ఆ ముగ్గురూ పరారీ అయ్యారు. నాలుగు రోజుల తర్వాత కథువాలో ఉన్న సన్యాల్ బెల్ట్ వద్ద మళ్లీ ఎదురుపడ్డారు. దీంతో అక్కడ ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో నలుగురు పోలీసులతో పాటు మరో ముగ్గురు మృతిచెందారు. కథువా అడవుల్లో ఉన్న ఉగ్రవాదులు ఎప్పటికప్పుడు తమ లొకేషన్ మారుస్తూ పరారీ అవుతున్నారు. ఆర్మీ, పోలీసు, ఎన్ఎస్జీ, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ దళాలు ప్రస్తుతం కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. రుయి, జుథానా, ఘాటీ, సన్యాల్, బిల్లవార్ అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ జరుగుతున్నది.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. 13 మంది మృతి




**బనస్కాంత:** గుజరాత్‌లోని బనస్కాంతలోని అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీసాలోని జీఐడీసీ ప్రాంతంలోని ఒక బాణసంచా కర్మాగారంలో మంగళవారం ఉదయం ఈ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు. బాయిలర్‌లో పేలుడు సంభవించడంతో మంటలు చెలరేగాయి. ఈ ?ప్రమాదంలో ప్రాథమికంగా ముగ్గురు మృతిచెందారని భావించారు. అయితే ఆ తరువాత మరో పది మృతదేహాలు లభించడంతో మృతుల సంఖ్య 13కి చేరింది. ఈ ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఫ్యాక్టరీలోని మండే పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. రెస్క్యూ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రవీణ్ మాలి సహా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. పేలుడు కారణంగా భవనంలోని కొంత భాగం కూలిపోయిందని ప్రవీణ్ మాలి తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణం ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!



ఏప్రిల్ చివరి నాటికి భారతీయ జనతాపార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక కానున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. రానున్న వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే, ఇప్పటికే 13 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఆయా రాష్ట్ర అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. అది ఈ నెల చివరినాటికి పూర్తవుతుందని సమాచారం. ఏప్రిల్ చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారింలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యనాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు. జేపీ నడ్డా 2020 జనవరి 20న పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## భారత్?-చైనా అధ్యక్షులు అభినందనలు తెలుపుకున్న వేళ





**బీజింగ్:** గతంలో భారత్-చైనా అంటే ఒక యుద్ధ వాతవారణమే కనిపించేది. భారత్ తో పాకిస్తాన్ ఏ రకంగా కయ్యానికి కాలు దువ్వుతుందో ఆ రకంగానే ఉండేది చైనాతో కూడా. అయితే భారత్-చైనా సంబంధాలు ఇప్పుడు దాదాపు మెరుగైన స్థితిలోనే కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్ల నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఎక్కడా కనిపించకపోవడమే ఇందుకు ప్రధాన ఉదాహరణగా చెప్పొచ్చు. అయితే భారత్ తో స్నేహ హస్తం కోసం చైనా కొన్ని నెలల నుంచి ఎదురుచూస్తోంది. భారత్ తో కలిసి ఎలిఫెంట్ డ్రాగన్ డ్యాన్స్ చేయాలంటూ ఇప్పటికే చైనా చాలా సార్లు స్నేహ హస్తాన్ని ఇవ్వమని నేరుగానే అడిగేసింది. దీనికి భారత్ కూడా సానుకూలంగానే స్పందించింది. చైనాతో స్నేహ పూర్వకంగా కలిసి పని చేయడానికి తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని ప్రధాని మోదీ కూడా ఇటీవలే స్పష్టం చేశారు. ఇరు దేశాలది ఘనమైన చరిత్ర అని, ప్రపంచ జీడీపీలో ఇరు దేశాలది సగం వాట ఉందంటే భారత్-చైనాలు ఎంత బలమైన దేశాలో అర్థం చేసుకోవచ్చని కూడా ఆ సందర్భంలో మోదీ పేర్కొన్నారు. భారత్ చైనాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు మొదలై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇరు దేశాల అధ్యక్షుడు మంగళవారం అభినందనలు తెలుపుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడారు. ఈ క్రమంలోనే ఇరు దేశాల అధ్యక్షులు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఇరు దేశాలు మరింత స్నేహ పూర్తకంగా కలిసి పని చేయాలని, భారత్ చైనాల బంధం ఎలిఫెంట్ డ్రాగన్ టాంగో రూపంలో ఉండాలని ఈ సందర్భంగా జిన్ పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల సంబంధాలు శాంతియుతంగా, స్నేహపూర్వకంగా మారడానికి మార్గాలను కనుగొనాలని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కమ్యూనికేషన్ తదితర వాటిల్లో మరింతగా పెంచుకోవాలని జిన్‌పింగ్ సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో శాంతిని కాపాడడంలో భారత్‌తో కలిసి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నానని అన్నారు

## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్

**ఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లును రేపు(బుధవారం) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన తరుణంలో బీజేపీ ఎంపీలకు విప్ జారీ చేసింది ఆ పార్టీ అధిష్టానం. రేపు తప్పనిసరిగి బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ చేసింది. అయితే ఈ బిల్లును ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు. బుధవారం మధ్యాహ్నం గం. 12.15 ని.లకు వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో చర్చ ప్రారంభం కానుంది. దీనిపై ఎనిమిది గంటలపాటు చర్చ జరపనున్నారు ఎంపీలు. ఈ బిల్లుకు అనుకూలంగా 298 మంది ఎన్డీఏ ఎంపీలు ఉన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీలంతా లోక్ సభకు హాజరుకావాలని విప్ జారీ చేశారు. బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది. బిల్లును ప్రవేశపెట్టడంపై రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడి చర్చించనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే సూచనప్రాయంగా తెలిపింది. ముస్లింల ప్రయోజనాలకు భంగకరంగా ఉన్న ఈ బిల్లు చట్ట విరుద్ధమని ప్రతిపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. పలు సవరణలతో పార్లమెంట్ సంయుక్త కమిటీ ఆమోదం పొందిన బిల్లుకు వ్యతిరేకంగా పలు ముస్లిం సంస్థలు ర్యాలీలు సైతం చేపట్టాయి.

# స్మార్ట్ రేషన్ కార్డులు



-మొదటిపేజీ తరువాయి

అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

**24 గంటల్లోపు నగదు జమ..**

ఇవాల్టి నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**రేషన్ బియ్యం స్మగ్లింగ్..**

5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు. దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

**జగన్ ప్రభుత్వంలో అవినీతి..**

గత జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతు సహాయక కేంద్రాల ఏర్పాటు...**

రబీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ సప్లై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**రెండో సిలిండర్ బుక్ చేసుకోండి..**

ఈ నెల ఒకటో తేదీ నుంచి దీపం 2 పథకం కింద రెండో సిలిండర్ బుక్ చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దీపం 2 పథకం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్‌తో ఈ కెవైసీ లింక్ చేసుకోవాలని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాహనాల కొనుగోళ్లలో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# రాధకు అచ్చిరాని రాజకీయాలు



**విజయవాడ :** వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు పిలుపు వినిపించలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. తల్లీ కొడుకులకు కేవలం చెరొక సారి మాత్రమే ఎమ్మెల్యే అవకాశం లభించింది. దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు. ఇప్పుడు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీగా పదవి వచ్చేది కూడా కష్టంగా మారింది. కాపు సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న వంగవీటి కుటుంబాన్ని అన్ని పార్టీలూ పక్కన పెడుతున్నాయి. ప్రధానంగా టీడీపీ కూడా ఇప్పుడు పక్కన పెట్టడానికి ఎక్కువ మంది కాపులకు మొన్న అవకాశం కల్పించడమే. ఎమ్మెల్సీలుగా ఐదు పోస్టులు ఖాళీఅయినా, అదీ ఎమ్మెల్యే కోటాలో అయినా ఖచ్చితంగా ఇచ్చిన హామీ మేరకు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని అందరూ ఎక్స్పెక్ట్ చేశారు. కానీ జనసేన నుంచి కొణిదల నాగబాబు, బీజేపీ నుంచి సోము వీర్రాజులను ఆ పార్టీ నాయకత్వాలు ఎంపిక చేయడంతో వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేని పరిస్థితి టీడీపీ నాయకత్వానికి ఎదురయింది. మిగిలిన సామాజికవర్గాలకు ఇవ్వాల్సి వచ్చిందివంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. టీడీపీ ఓటమి పాలవ్వగా, ఆయనకు టిక్కెట్ కూడా దక్కలేదు. 2024 ఎన్నికల్లోనూ వివిధ కారణాలతో ఆయన పోటీకి దూరంగా ఉంచింది టీడీపీ అధినాయకత్వం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించింది. వంగవీటి రాధా రాష్ట్ర మంతటా పర్యటించారు. అనేక సభల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, మచిలీపట్నం,గుడివాడ ఇలా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని టీడీపీ అధినాయకత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకూ వంగవీటి రాధాకు పదవి రాకపోవడానికి అనేక కారణాలున్నాయి. వంగవీటి రాధా కంటే ఇప్పుడు కాపు సామాజికవర్గంలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్లుగా ఉన్నారు. ఆయన కాపులందరినీ ఏకతాటిపైకి తేగలిగిన నాయకుడు కావడంతో ఇక రాధాతో పనేంటి? అన్న ధోరణిలో టీడీపీ నాయకత్వం ఉన్నట్లు కనపడుతుంది. మరోవైపు జనసేన ఇచ్చే పదవులు కాపులకే అయినప్పుడు, తాము కూడా అదే సామాజికవర్గానికి ఇచ్చేదానికంటే మరొక క్యాస్ట్ కు ఇచ్చి ఆ ఓట్లను సొంతం చేసుకోవడానికి టీడీపీ నాయకత్వానికి మరొక దారి కనిపించడం లేదు. అందుకే వంగవీటి రాధా కంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ ముఖ్యం కావడం, మిత్రపక్షంగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ ఇస్తారని, ఇక తమ నేతకు ఇచ్చే అవకాశం ఉండకపోవచ్చన్న భావన వంగవీటి రంగా అభిమానుల నుంచి వ్యక్తమవుతుంది.

# ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్

**గుంటూరు :** ఉన్నది కూటమి ప్రభుత్వమే. కానీ హవా మొత్తం వైసీపీదే అక్కడ. ఎందుకలా జరుగుతోంది? కారణాలు ఏమై ఉంటాయి? అటు నుంచి ఇటు ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. కానీ ప్రత్యర్ధి పార్టీని కట్టడి చేయడంలో ఎందుకంత ఫెయిల్యూర్.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి కాలానికి దగ్గర పడుతోంది. అనేక ప్రాంతాల్లో వీరు పట్టు సాధిస్తోన్న పరిస్థితులు కూడా ఉన్నాయ్. పల్నాడు జిల్లాలో దాదాపు అన్ని సెగ్మెంట్లలోనూ కూటమి పార్టీ లీడర్లు ఇటు పొలిటికల్ గా అటు ప్రభుత్వ పరంగా పట్టు సాధిస్తున్న పరిస్థితులు. అయితే ఈ జిల్లాలోని ముఖ్యమైన నరసరావు పేట, మాచర్ల ప్రాంతాల్లో మాత్రం అలాంటి సీన్ కనిపించడం లేదని అంటున్నారు.పల్నాడు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో.. టీడీపీ లీడర్లు తమదైన స్టైల్లో పార్టీ కేడర్ ని పటిష్టం చేసుకునే యత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను సైతం ఇటు వైపునకు ఆకర్షితులను చేయడంలో విజయం సాధిస్తున్నారు. అయితే నరసరావుపేటలో మాత్రం కూటమికి అనుకూల వాతావరణం ఏమంత గొప్పగా కనిపించడం లేదంటున్నారు. గత ఎన్నికల టైంలో టీడీపీ ఇక్కడ గెలిచినా.. ప్రస్తుత పరిస్థితులు మాత్రం వైసీపీకే అనుకూలంగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వైసీపీకంటే కూటమి పార్టీలే పటిష్టంగా ఉంటే.. ఒక్క నరసరావు పేటలోనే ఇలా ఎందుకు జరుగుతోంది? అన్న చర్చ నడుస్తోందిక్కడ. కూటమి పార్టీల అంతర్గత వర్గాల్లోనూ ఈ చర్చ జోరుగానే సాగుతోందట.నరసరావుపేట విషయంలో టీడీపీ అధిష్టానం ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలను పిలిపించి మాట్లాడిందట. అంతే కాదు పార్టీ పటిష్టత వ్యవహారంలో గట్టి చర్యలు చేపట్టాలనే కోరారట. అయితే నానాటికీ కూటమి పార్టీల్లో ఐక్యత తగ్గుముఖం పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో పార్టీలో తమ భవితవ్యం ఏంటో అర్థం కావడం లేదని వాపోతున్నారట స్థానిక తెలుగు తమ్ముళ్లు. ఇందుకు కారణం ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అరవింద్ బాబు తీరేనంటున్నారు. ఈయన ఇతర నేతలను కలుపుకుపోవడంలో పూర్తిగా వెనకడుగు వేస్తున్నారనీ వాపోతున్నారు కార్యకర్తలు. తానేంటో, తన వర్గం నేతలేంటో.. అన్నట్టుగా ఈయన ధోరణి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక టీడీపీ లీడర్లు.పైకేమో మనమంతా ఒక్కటేనంటారట. అదే లోలోన మాత్రం.. సామాజిక వర్గాల వారీగా భారీ ఎత్తున విబేధాలు నడుస్తున్నాయట. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం సాగుతోందని చెబుతున్నారు. దీంతో ఏదైనా కార్యక్రమం జరిగితే.. కూటమినేతలు కలసికట్టుగా హాజరైన దాఖాలేలేవు. దీన్నిబట్టీ ఇక్కడ వీరి మధ్య ఎంత ఐక్యత ఉందో ఊహించుకోవచ్చంటున్నారు కార్యకర్తలు.నరసరావుపేట ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పడానికి ఇటీవలి ఎంపీపీ ఎన్నికలే.. ఒక ఉదాహరణగా చెబుతున్నారు విశ్లేషకులు. పార్టీ సంగతి అటుంచి తన వర్గాన్ని కాపాడుకోవడంలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయవంతం అవుతున్నారనీ అంటున్నారు. వైసీపీ నిర్వహించిన ఫీజు పోరులో గోపిరెడ్డి స్థానిక విద్యార్థులను మొబిలైజ్ చేయడంలో గొప్పగానే సక్సెస్ సాధించారన్న మాట వినిపిస్తోంది.క్యాంపు రాజకీయాలే కావచ్చు, మరేదైనా కార్యక్రమాలు కావచ్చు.. నిజయోజవర్గంలోని ఇతర వైసీపీ నేతలను ఆకర్షించడంలో కూటమి లీడర్లు సక్సెస్ అవుతున్నారు. కానీ, నరసరావుపేట–ఎంపీపీ ఎలెక్షన్ల వ్యవహారం చూస్తే అక్కడెలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే ఎంత చొరవ చూపినా ఆయనకు సహకరించడానికి ఇక్కడ కూటమి లీడర్లు.. సిద్ధంగా లేనట్టు సమాచారం. పార్టీ ఒకటే కానీ, వర్గాలు మాత్రం రెండు మూడుగా ఉన్నట్టు తెలుస్తోంది. దానికి తోడు కూటమిలో వివిధ పక్షాలు ఒకే వేదికపై రావడానికి ఇష్టత చూపక పోవడంతో.. వైసీపీ తన హవా కంటిన్యూ చేస్తోందట.ఇక మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ఫలితాల వరకూ పటిష్టంగానే కనిపించారు. కానీ, రిజల్ట్స్ తర్వాత ఆయన పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని సమాచారం. ఇందుకుగల కారణాలేంటని ఎవరికి వారు విశ్లేషించుకుంటున్నారట.రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఇతర ప్రాంతాల్లో కూటమి పటిష్టత ఎలాగున్నా మాచర్లలో మాత్రం తీవ్ర నిరాశాజనకంగా ఉన్నట్టు తెలుస్తోంది. సొంత పార్టీ కార్యకర్తలే తీవ్ర నిరాశా నిస్పృహలు కనబరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ తీసుకురావడంలో.. మార్చర్ల నియోజకవర్గం మంచిగానే సక్సెస్ సాధించింది. కానీ, స్థానిక రాజకీయ స్థితిగతుల్లో పట్టు సాధించడంలో మాత్రం ఇంకా వెనకంజలోనే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎలా కంట్రోల్ చేస్తారు? ప్రత్యర్ధి వర్గానికి చెందిన నేతలను ఎలా కట్టడి చేస్తారు? అన్నదిక్కడ ప్రశ్నార్ధకంగానే ఉందట. అసలే కూటమి అంటే ఏక పార్టీ కాక పోవడం. టీడీపీలోనూ రకరకాల వర్గాలుగా తయారు కావడంతో.. సమస్య జటిలంగానే ఉన్నట్టు అంచనా

## మా పింఛన్ల ముందు ఆ బటన్లెంత



-మొదటిపేజీ తరువాయి

విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.

అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో వైఎస్ జగన్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

తెలపనున్నారు వైఎస్ జగన్. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దౌర్జన్యాలు, కిడ్నాప్‌లు చేసినా, కేసులు పెట్టి వేధించినా.. అన్ని ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లోని 8 నియోజకవర్గాల్లోని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు, కో%–%ఆప్షన్ సభ్యులు హాజరవుతారు. ఇటీవలి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో చోటు చేసుకున్న అప్రజాస్వామిక పరిణామాలు చర్చించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపైనా సమావేశంలో పార్టీ అధ్యక్షుడు దిశా నిర్దేశం చేస్తారు. ముఖ్యంగా కష్టకాలంలో పార్టీ కోసం అన్ని కష్టాలు ఎదుర్కొని నిలబడిన నాయకులు, ప్రజా ప్రతిన్యిధులకు మరింత స్ఫూర్తినిచ్చేలా ఈ సమావేశం నిర్వహిస్తున్నారు.

## పవన్ కామెంట్స్‌తో కాపులు రగిలిపోతున్నారటగా



**ఏలూరు :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం ఆగ్రహంగా ఉన్నట్లు కనపడుతుంది. తరచూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తననే కాకుండా కాపు సమాజికవర్గాన్ని కించపర్చే విధంగా ఉన్నాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. నిన్న అమరావతిలో జరిగన పీ4 పథకం ప్రారంభం కార్యక్రమంలో కూడా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ట్యాగ్ చేస్తూ కొందరు సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతున్నారు. మన వద్ద సత్తా లేనప్పుడు.. సత్తా, ప్రతిభ, బలం , సమర్థత, తెలివితేటలు ఉండే నాయకుడికి మద్దతివ్వాలని తాను అనుకున్నట్లు ఆయన చంద్రబాబును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఆయనకు మద్దతు ఇస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చేసిన వ్యాఖ్యలు తమకు ఇబ్బందికరంగా మారాయంటున్నారు... ఆంధ్రప్రదేశ్ లో అధిక శాతం కాపు సామాజికవర్గ ఓటర్లున్నారు. కొన్ని జిల్లాల్లో వారే శాసిస్తారు. కాపులు ముఖ్యమంత్రి కావాలని గత కొంతకాలంగా కోరుకుంటున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కావడం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే కమ్మ, వైసీపీ అధికారంలోకి వస్తే రెడ్డి సామాజికవర్గం తప్ప కాపులుకు అవకాశం ఉండదు. అలాంటి సమయంలో జనసేన పార్టీని తమ సొంత పార్టీగా భావించామని, అధికారం దిశగా అడుగులు వేయాలి తప్పించి, ఒకరి చేయి కింద నీళ్లు తాగడమేంటని కొందరు నేరుగా సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని ఒప్పుకోవడమంటే రాజకీయంగా విఫలమయినట్లేగా? అని మరికొందరు నేరుగానే నిలదీస్తున్నారు 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు కూడా కాపు సామాజివర్గం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కావడంతో పెద్దగా ప్రజారాజ్యానికి జనం నుంచి ఆమోదం లభించలేదు. చిరంజీవి చరిష్మా కూడా నాడు సరిపోకపోవడంతో కేవలం పద్దెనిమిది సీట్లకే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో తర్వాత ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో చిరంజీవి విలీనం చేయడాన్ని కూడా కొందరు తప్పుపట్టారు. ఇప్పుడు తమ్ముడు కూడా తెలుగుదేశంతో జత కలసి తన పార్టీని తానే కించపర్చుకునే విధంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని చెప్పడం అంటే ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు, అభిమానులను కించపర్చడమే కదా? అని వారు అంటున్నారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబును పొగడ్తలకే పరిమితమయినట్లు కనిపిస్తుందని, కనీసం హామీలు అమలు చేయాలని నిలదీసే శక్తిని కూడా కోల్పోయిన పవన్ కల్యాణ్ తన బలహీనతను ఇలా బయటపెట్టుకుంటున్నారన్న విమర్శలు నెట్టింట జోరుగా వినిపిస్తున్నాయి. మిత్రపక్షంగా ఒకసారి ప్రశంసలు కురిపించడం వేరు. కానీ వీలు చిక్కినప్పుడల్లా పొగడ్తలతో ముంచెత్తడమంటే పార్టీ క్యాడర్ ను నిరాశలోకి నెట్టడమేనని, అలాగే వెన్నుదన్నుగా నిలిచిన కాపు సామాజికవర్గాన్ని కూడా కించపర్చినట్లేనన్న అభిప్రాయం సోషల్ మీడియాలో వ్యక్తమవుతుంది. సత్తా లేకపోతే.. ఎందుకు పార్టీ పెట్టాలి? ఎందుకు పోటీ చేయాలి? అని కొందరు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద పవన్ సద్దుద్దేశ్యంతో చేసిన వ్యాఖ్యలు కూడా బయటకు వెళ్లేసరికి అవి వేరే రూట్ కు వెళుతున్నట్లు కనిపిస్తుంది.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నియోజకవర్గంలో సమస్యలపై సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వినతి

## పర్చూరు నియోజకవర్గంలో పై సీఎం వరాల జల్లు

చిన్నగంజాం స్వర్ణ సాగరం, ఏప్రిల్ 1:





చిన్నగంజాం మండలంలోవి :- 1 "ఎండోమెంట్: చిన్నగంజాం లో పురాతమైన భావనారాయణ స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందినది. ప్రస్తుతం ఈ దేవాలయం శిథిలావస్థలో ఉంది. కావున భక్తుల అభ్యర్థన మేరకు ఈ గుడిని అభివృద్ధి చెయ్యాలి. 2.ఎండోమెంట్ : మోటుపల్లిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది భక్తుల కోరిక మేరకు ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.3. యం జి యన్ఆర్ ఈ జి ఎస్: పెద్దగంజం పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామాలు సముద్ర తీర ప్రాంతంలో ఉన్నాయి. ఈ ప్రాంతం అభివృద్ధిలో తీవ్ర వెనుకబాటు గురైంది.9 అనుబంధ గ్రామాలలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి సుమారు 17.55 కిలోమీటర్లు 12.11 కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. 4. ఆర్ అండ్ బి: దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని పెద్దగంజం చిన్నగంజాం మధ్య మీ ఆశీస్సులతో ఇక్కడ ప్రజల చిరకాల స్వప్నం 83 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ వారధి నిర్మాణం చేపట్టాం. ఈ బ్రిడ్జ్ రెండు వైపులా పెద్దగంజాం నుంచి రాజుబంగారుపాలెం కి వయా రొంపేరు వాగు మీదుగా బి టి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను..5 . పి ఐ యు రోడ్: పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకు కోటి రూపాయలు వేయడంతో బిటీ రోడ్డు నిర్మాణం,అలాగే ఎన్టీఆర్ వారధి నుంచి (చీరాల–ఒంగోలు హైవే) హైవే వరకు మూడు కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. 6. పంచాయతీ రాజ్ : చిన్నగంజాం మండల పరిధిలో ఐదు పంచాయతీలలో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. గోనసపూడి, చిన్నగంజాం, చింతగుంపలి, నీలాయపాలెం, మోటుపల్లి గ్రామాలలో ప్రధాన సమస్యలైన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. 7. టూరిజం: మోటుపల్లి పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం పర్యాటకంగా తీర్చిదిద్దవచ్చు. తీర ప్రాంత అభివృద్ధిలో భాగంగా చీరాల లిమిట్స్ లో ఉన్న సముద్ర తీర ప్రాంతం నుంచి కాటంవారి పాలెం గ్రామము వరకు రహదారి నిర్మాణం చేపడితే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. 8 "నేషనల్ హైవే : గుంటూరు నుంచి నాగులుప్పలపాడు (వయా పెదనందిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా) ఓల్డ్ మద్రాస్ రోడ్డును నేషనల్ హైవే గా మార్చాలని కోరుతున్నాను. మోటుపల్లి %-% కుంట వరకు నేషనల్ హైవే ని ర్మించాలని కోరుతున్నాను. (వయా పెదగంజం, మోటుపల్లి, కోస్ట్ ఏరియా మీదుగా కుంట వరకు) బాపట్ల నుంచి కొమ్మలపాడు వరకు నూతన హైవే వయా చెరుకూరు, పర్చూరు,యద్దనపూడి , మార్టూరు, బల్లికురవ మీదుగా నూతన హైవే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

1.పోర్టు నిర్మాణం :మోటుపల్లి పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం పోర్టుకు అనుకూలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో షిప్ మరియు పోర్టుల శాఖ అధికారులు ఇక్కడ పరిస్థితులపై అధ్యయనం చేశారు. తమరు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారిస్తే ఇక్కడ పోర్టు నిర్మాణం జరిగే అవకాశం ఉంది. షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉపాధి పర్యాటక రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉంది.2. ఐ డి సి :- నియోజకవర్గంలో నూతనంగా 04 ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయాలి. నాగులపాలెం, పూసపాడు, పోతినేనివారిపాలెం, భీమవరం గ్రామాలలో లిఫ్టులను నూతనంగా ఏర్పాటు చేయాలి. 3.ఐ డి సి :- లిఫ్టుల పునరుద్ధరణ: వ్యవసాయ ఆధారిత నియోజకవర్గమైన పర్చూరులో తీవ్ర వర్షాభావ పరిస్థితులు కారణంగా నీటి కొరత కారణంగా పంటలు సరిగా పండక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 32 ప్రభుత్వ ఎత్తిపోత పథకాలు నిర్విరామంగా రైతులకు ఎంతో ఉపయోగపడ్డాయి. వైసీపీ ప్రభుత్వంలో నిరాదరణ గురయ్యాయి. 32 ప్రభుత్వ పథకాలను 11 ప్రైవేటు పథకాలను ఆధునికరించాలని కోరుతున్నాం. 4 యన్ ఎస్ పి :- నియోజవర్గంలో పెండింగ్ లో ఉన్న నాగార్జునసాగర్ కాలువలు అధికరణ, మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. 5 యన్ ఎస్ పి:- యన్ ఎస్ పి ఆఫీస్ కి నూతన భవనం శాంక్షన్ చేయాలి. 6 మైనారిటీ: నియోజకవర్గంలోని మైనారిటీలకు నూతన షాది ఖానాలు, ఈద్గాలు, కమ్యూనిటీ హాల్స్, బరియల్ గ్రౌండ్స్ , ఆధునికరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 7 కమ్యూనిటీ హాల్స్: నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. 8 వెల్ఫేర్: బీసీ లకు నూతన స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు, ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. 9 వెల్ఫేర్: ఎస్సీ ఎస్టీ కులాలకు నూతన స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు, ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. 10 వెల్ఫేర్: %హజ% లకు నూతన స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు, ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

11 ఇండస్ట్రియల్ పార్క్ : పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా రూ 9.10 కోట్లతో నేషనల్ హైవే నుంచి వలపర్ల ప్రపోజల్ ఇండస్ట్రియల్ పార్కు వరకు డబల్ రోడ్డు మరియు సెంట్రలైజింగ్ లైటింగ్ ఏర్పాటు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.12 ఏ పి ఐ ఐ సి :- ఎన్ హెచ్ 5 నుంచి ఏ పి ఐ ఐ సి పార్క్ నాగరాజుపల్లి వరకు రోడ్డు, మార్టూరు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. దీనికి తగ్గట్లు మరింత అభివృద్ధి జరిగే విధంగా ఏ పి ఐ ఐ సి ద్వారా నాగరాజు పల్లి కీ వయా ఇసుక దర్శి రోడ్డులో నుంచి కాలువ క్రాస్ చేసి లోపల నుంచి రోడ్ వేయవలసిన ఆవశ్యకత ఉంది. 13. వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ : ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో నీటి ఇబ్బంది లేకుండా, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. 14 ఆటోనగర్: ఇంకొల్లు మార్టూరు పర్చూరు పట్టణాలలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఆటోనగర్ ఆవశ్యకత ఉంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన యువత చిన్నచిన్న వృత్తులపై ఆధారపడి జీవన సాగిస్తున్నారు. కావున ఈ మూడు ప్రాంతాలలో ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 15. పి ఐ యు నియోజవర్గంలో పెండింగ్లో ఉన్న అన్నీ పి ఐ యు రోడ్లను మంజూరు చేసి నూతనవి చేపట్టాలని కోరుతున్నాను. 16 ఇరిగేషన్ /డ్రైనేజీ: కృష్ణా వెస్ట్రన్ డెల్టా కొమ్మూరు కాలువ భూసేకరణ సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ 5.25 కోట్ల నిధులను విడుదల చేయాలని కోరుతున్నాను. 17 అగ్రికల్చర్: వ్యవసాయ ఆధారితమైన పర్చూరు నియోజకవర్గంలో మూడు వ్యవసాయం మార్కెట్ల ఆవశ్యకత ఉంది. పర్చూరు కారంచేడు, మార్టూరు యద్దనపూడి, ఇంకొల్లు చిన్నగంజాం, మండలాలకు మూడు వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటు గోడౌన్స్ అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. 18 ఆర్ డబ్ల్యు ఎస్ ఇరిగేషన్: ఇంకొల్లు లో డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తుంది. చుట్టుపక్కల 100 గ్రామలకు ఇంకొల్లు మెయిన్ సెంటర్ గా ఉంది. కొద్దిపాటి వర్షాలకు డ్రైన్లు పొంగిపొర్లి రోడ్లన్నీ జలమవుతున్నాయి మురుగునీరంతా ఇండ్లలోకి చేరుతుంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి 14 కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. 19 : సి ఎం ఆర్ ఎఫ్ అరాచక వైసిపి పాలనలో పేదలు సరైన వైద్యం అందక , కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయారు. కానీ మన కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజకీయాలకతీతంగా వైద్యం నుంచి ప్రాణదాతగా నిలిచారు. గత ప్రభుత్వంలో నిలిచిన 25 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించి న్యాయం చేయాలని కోరుతున్నాను. 20 గుంటూరు ఛానెల్ విస్తరణ: పర్చూరు నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల గుంటూరు ఛానల్ పొడిగింపుకు నిధులు మంజూరు చేసి భూసేకరణ వేగవంతం చేసి రైతాంగానికి అండగా నిలవాలని కోరుతున్నాను 21 డ్రైనేజీ: కృష్ణ వెస్ట్రన్ డెల్టా పరిధిలోని పరిధిలోని వరద కాలువల అభివృద్ధి పనులు పెండింగ్ నిధులు విడుదల చేయించాలని కోరుతున్నాను. 22 రోడ్స్ అండ్ బిల్డింగ్స్: నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖలో ఉన్న పెండింగ్లో ఉన్న బీటీ రోడ్ల మరమ్మత్తులు, నూతన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

1.నియోజకవర్గంలో అంగన్వాడి భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. 188 కొత్త బిల్డింగులు నిర్మాణం అసంపూర్తిగా ఉన్న 36 భవనాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 2 మెడికల్ అండ్ హెల్త్ :- పర్చూరు మరియు మార్టూరు పట్టణాలలో ఉన్న సి హెచ్ సి లు 100 పడకల ఆస్పత్రులుగా కి అప్ గ్రేడేషన్ చేయాలి. 3 మెడికల్ అండ్ హెల్త్ :- పెదగంజాం, మోటుపల్లి, వలపర్ల గ్రామాలలో నూతన పి హెచ్ సి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఆయా గ్రామాలలో అత్యధిక జనాభాను కలిగి ఉన్నారు.నూతన పిహెచ్సి లను మంజూరు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నాను. 4 ఎలక్ట్రికల్ :- నియోజకవర్గంలో 06 ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు ఏర్పాటుచేయవలసిన ఆవశ్యకత ఉంది. వలపర్ల, కడవకుదురు , కొనికి, రాజుబంగారు పాలెం, బొల్లాపల్లి, కోళలపూడి. 5 ఎలక్ట్రికల్ :- ప్రపోజల్ ఇండస్ట్రియల్ పార్క్ లో భాగంగా వలపర్లకు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ను శాంక్షన్ చేయవలసిన అవసరం ఉంది 6 ద్యుత్ సమస్య :- నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యల పరిష్కారం నూతన పనులను ఆమోదించాలని కోరుతున్నాను. 7 రైల్వే క్రాసింగ్ బ్రిడ్జ్ :- చిన్నగంజాం, సోపిరాలలో రైల్వే క్రాసింగ్ బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. బ్రిడ్జ్ లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపడితే సమస్య పరిష్కారం లభిస్తుంది. 8 రెవెన్యూ : అనేక ఏళ్ళుగా పెండింగ్లో ఉన్న ఇనాం భూముల సమస్యను మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టం. పర్చూరు మండలంలో ఎదుబాదు, చెన్నుబొట్లపాలెంఅలాగే మార్టూరు మండలంలో లక్కవరం, జంగమహేశ్వరపురం లకు ఉన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి మీ చేతుల మీద పట్టాలు అందించాలని కోరుతున్నాను.9అంబేద్కర్ భవనాలు :- నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాలలో అంబేద్కర్ భవనాలను నిర్మించాలని కోరుతున్నాను. 10. పి ఆర్ గ్రావెల్ రోడ్స్: గ్రామాలలో పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్ల మరమత్తులకు నిధులు మంజూరు చేసి రైతాంగానికి అండగా నిలవాలని కోరుతున్నాను.

11 హ్యాండ్ లుమ్స్ టెక్స్ టైల్ :- మార్టూరు మండలం వలపర్ల గ్రామం. శ్రీ వీరంజనేయులు హ్యాండ్ లుమ్ %ఽ% టెక్స్ టైల్. (గుంటి వెంకటేశ్వర్లు గారి లెటర్) 12 పోలీస్: పర్చూరు నియోజకవర్గంలో నూతన డిఎస్పీ కార్యాలయం, పోలీస్ సర్కిల్స్ ను కేంద్రీకరణ చేసి అన్ని పోలీస్ స్టేషన్లకు సొంత భవనాలు మరియు వాహనాలు ఏర్పాటుకు , మార్టూరులో పోలీస్ క్వార్టర్స్ ఆధునికరణ చేయాలని కోరుతున్నాను. 13 పోలీస్ : మార్టూరులో పోలీస్ క్వార్టర్స్ ఆధునికరణ చేయాలని కోరుతున్నాను. 14 బస్ డిపో :ఇంకొల్లు బస్ డిపో నిర్మాణానికి 30 ఏళ్ల క్రితమే ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించి శంకుస్థాపన చేశారు. ఏళ్ళు గడుస్తున్న ఎలాంటి పురోగతి లేదు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఇంకొల్లులో డిపో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. 15 నూతన రెవిన్యూ డివిజన్ గా పర్చూరు లేదా మార్టూరులో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 6.మినీ స్టేడియం :- చిన్నగంజాం, మార్టూరు, ఇంకొల్లు, యద్దనపూడి మండల కేంద్రాలలో క్రీడాభివృద్ధికి మినీ స్టేడియాలు మంజూరు చేయాలని కోరుతున్నాను

17. ఎడ్యుకేషన్ : నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కోసం ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నగంజాంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతున్నాను 18. ఫైర్ స్టేషన్ :- ఇంకొల్లు, పర్చూరు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కోరుతున్నాను.ఏదైనా ప్రమాదం జరిగితే ఇతర నియోజకవర్గాల నుంచి ఫైర్ ఇంజన్ రావాల్సిన పరిస్థితినెలకొంది. పర్చూరు, ఇంకొల్లులో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. 19. హెూమియోపతి హాస్పటల్: పర్చూరు మండలంలో ఉప్పుటూరులో హెూమియోపతి హాస్పటల్ భవననిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. 20 అండ్ 21 ఆక్వా కల్చర్: నియోజకవర్గంలో ఆక్వా కల్చర్ సాగు అత్యధికంగా ఉందని ఆస్ట్రేలియా ఇండియాకు మధ్య ఆక్వా జోన్ ఏర్పాటు చేసి వాణిజ్యం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ఆస్ట్రేలియా ఇండియా మరియు న్యూజిలాండ్ లలో ఆక్వా ఉత్పత్తుల అమ్మకాలకు చర్యలు తీసుకొని వాణిజ్య అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను. 22 టొబాకో బోర్డు: బ్లాక్ బెర్రీ టొబాకోను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము

23. బకింగ్ హామ్ కెనాల్ :- బ్రిటిష్ కాలంలో బకింగ్ హామ్ కెనాల్ ద్వారా రవాణా వ్యవస్థను కొనసాగించారు. ఇక్కడి నుంచి ఇంగ్లాండుకు సుగంధ ద్రవ్యాలు, గుర్రాల వాణిజ్య ఎగుమతులు చేశారు.ఈ కెనాల్ అభివృద్ధి చేస్తే సులభ రవాణా, అత్యధిక శాతం ఖర్చులు తగ్గుతాయి. 24. బస్సు ఆక్సిడెంట్ :- 2024 మే నెలలో ఓటు హక్కు వినియోగించుకుని తిరిగి హైదరాబాద్ వెళుతున్న సమయంలో బస్సు షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సు దగ్ధమైంది. చిన్నగంజాం మండలానికి చెందిన 4 మృతి చెందారు. మృతులకు క్షతగాత్రులకు పెండింగ్ ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని కోరుతున్నాను.

# మద్యం సేవించి వాహనాలను నడిపితే కేసు నమోదు చేస్తాం, సీఐ తిమ్మయ్య

స్వర్ణ సాగరం బుచ్చినాయుడుకండ్రిగ ఏప్రిల్ 1

మద్యం సేవించి వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని బుచ్చినాయుడుకండ్రిగ సీఐ తిమ్మయ్య తెలిపారు. ఆయన మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగలోని చెక్పోస్టు నందు డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మెయిన్రోడ్డులో ట్రాఫిక్ను అదుపు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్డు ప్రమాదాల



నివారణ కొరకు ప్రత్యేక నిఘా పెడుతున్నట్టు తెలిపారు. వాహనదారులు మద్యంసేవించి డ్రైవింగ్ చేసిన, ఓవరుస్పీడ్తో నడిపిన, ఓవరులోడ్డుతో వెళ్లిన కఠినచర్యలు తీసుకొంటామన్నారు. ఆటో డ్రైవర్లులకు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. వాహనాలకు సంబందించిన రిజిస్ట్రేషన్పత్రాలు వాహనాల్లో ఉండాలని తెలిపారు.

# సామాజిక సేవలో అలుపెరుగని బాటసారి





## విద్యార్థులకు అండగా డాక్టర్ కోటేశ్వర బాబు

## జర్నలిజంతో పాటు పరోపకారం

## ముగిసిన శీతలపానియాల పంపిణీ

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి:

సామాజిక సేవలో అలుపెరుగని బాటసారి, అహర్నిశలు కష్టించే శ్రమజీవి. ఆత్మీయతకు, అభిమానికి, ఆదరణకు నిదర్శనం. జర్నలిజం వృత్తి నిర్వహిస్తూనే పరోపకారిగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవ చేయాలనే తపనతో తన తల్లికి వచ్చే రైల్వే పెన్షన్ తో ఎదుటివారికి కొంత ఖర్చు చేస్తూ ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ముందుకెళుతున్నారు. ఈ నేపథ్యంలో వేసవి ఎండలతో తల్లడిల్లుతున్న విద్యార్థులకు సాయం చేయాలనే సంకల్పంతో ఓఆర్ ఎస్, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. సుమారు రెండు వేల మందికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గం నలుమూలలా బుల్లెట్ వేగంతో చుట్టేశారు. లక్ష్యానికి మించి మంగళవారం నాటికి 2,426 మందికి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలంలోని యల్లంపల్లి ఎస్టీ కాలనీ, పాపనపల్లి, బీవీపురం యానాది కాలనీ, బీవీపురం, బీవీపురం అంగన్ వాడీ, మేలచ్చూరు ఎస్టీ కాలనీ, కలవగుంట, వెలంపాడు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యాపిల్, ఓఆర్ ఎస్, బిస్కెట్లను పంపిణీ చేశారు. తొలి రోజు పట్టణంలోని లోబావి ఎస్టీ కాలనీలో ప్రారంభమైన ఈ కార్యక్రమం రూరల్ మండలంలోని వెలంపాడు గ్రామంలో జరిగిన పంపిణీతో ముగిసింది. ఇలా విద్యార్థుల చదువుతోపాటు వారి సంక్షేమం గురించి ఆలోచిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇటీవలనే పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన ఆయన రెండు నియోజకవర్గాలను చుట్టేశారు. తర్వాత వేసవి తాపం నుంచి విద్యార్థులకు రక్షణ కోసం ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందించారు. గత మూడేళ్లుగా అనవాయితీగా కొనసాగుతున్న ఈ విద్యా సామగ్రి పంపిణీ ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభానికి నిర్వహించడానికి సిద్ధమవుతున్నారు. సేవాభావంతో ముందుకెళుతున్న ఆయన నిస్వార్థ సమాజ సేవలను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండరుల ఆవిష్కరణ

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 1





త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో మంగళవారం చిత్తూరు జిల్లా పూతల పట్టు నియో జకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి బంగారు పాళ్యం1 కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైతశకం-47) లను మాజీ జడ్పీటీసీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా మాజీ సర్పంచ్ పద్మావతమ్మ మాజీ వైస్ ఎంపిపి హిమాకర్ రాజా లు విడి విడిగా ఆవిష్కరించారు అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్లు ను పలువురికి వితరణ చేయడం జరిగిందిఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని వారు అన్నారు ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- బంగారుపాళ్యం1 కమిటీ అధ్యక్షులు, సభ్యులు బాలాజీ,వాణీశ్రీ, సిద్ధార్థ లు పాల్గొన్నారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15905



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఫిజియోథెరపీ విద్యార్థిని పరామర్శించిన మడకశిర యూ టి ఎఫ్ నాయకులు:



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 1

శ్రీ సత్యసాయి జిల్లా ఓబుల దేవర చెరువు మండలం నకు చెందిన మణి వర్ధన్ రెడ్డి కర్ణాటక రాష్ట్రం చికమంగళూరు నందు థర్డ్ ఇయర్ ఫిజియోథెరపీ చదువుతున్నాడు. ఉగాది పండుగ ముగించుకొని చిక్కమంగళూరు కు పోయే తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు మడకశిర మండలం గోవిందాపురం క్రాస్ దగ్గర బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైనాడు. ఈ సంఘటన చూసినటువంటి ఆ గ్రామ యువకుడు మహేష్ 108 కి ఫోన్ చేసి ఆస్పత్రికి తీసుకురావడంతో అప్పటికే అక్కడ ఉన్నటువంటి యుటిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు కే.భూతన్న, మడకశిర యూ టి ఎఫ్ మండల అధ్యక్షులు వి.ఎన్. మాలింగప్ప వేను వెంటనే స్పందించి మహేష్ తో కలిసి ఆసుపత్రి నందు డాక్టర్ అనిల్ భార్గవ్ తో మాట్లాడి ప్రథమ చికిత్స చేసిన పిదప మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి కి డాక్టర్ అనిల్ భార్గవ్ సిఫార్సు చేయడం జరిగింది.

# వార్షిక ఋణ, జీవనోపాధుల ప్రణాళిక తయారిపై శిక్షణ



స్వర్ణ సాగరం బుచ్చినాయుడుకండ్రిగ ఏప్రిల్ 1

మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మహిళ సంఘాలు వార్షిక ఋణ, జీవనోపాధుల ప్రణాళిక తయారు చేయడంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ ఒక కుటుంబం, ఒక జీవనోపాధి లక్ష్యానికి అనుగుణంగా గ్రామ సంఘం అసిస్టెంట్లతో స్వయం సహాయక సంఘాలల్లో 10 వ తరగతి ఆపైన చదువుకుని, ఆసక్తి కలిగిన మహిళలను గుర్తించి వారికి ప్రణాళిక తయారు చేయడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం గ్రామ సంఘం వారీగా సమావేశం ఏర్పాటు చేసి వారి ప్రణాళికను ఆన్లైన్ యాప్లో నమోదు చేస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ప్రతి సభ్యురాలు 2025 26 సంవత్సరంలో సీఐఎస్ ఆఫీసర్ శరత్, అకౌంటెంట్ హిమగిరిజ, తదితరులు పాల్గొన్నారు,

# శ్రీవారిని దర్శించుకున్న మోతుకూరి సోమశేఖర్ నాయుడు



కాణిపాకం, ఏప్రిల్ 1 స్వర్ణసాగరం

స్వామివారిని దర్శించుకున్న మోతుకూరి సోమశేఖర్ నాయుడు. ఐరాల శ్రీ ఏడుకొండల స్వామివారిని దర్శించుకున్న ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులచే ఆశీర్వాద అందుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని మనసారా కోరుకున్నానని తెలియజేశారు. ఆ ఏడుకొండల స్వామి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులుకి ఆరోగ్యం ప్రసాదించాలని, మరింత శక్తి సామర్థ్యాలు కలగజేయాలని స్వామివారిని కోరుకున్నా న ని తెలియజేశారు.

# ఏవో దామోదర్ రెడ్డి సన్మానించిన ఎంపీడీవో విజయలక్ష్మి

స్వర్ణసాగరం ఓజిలి ఏప్రిల్ 01



ఓజిలి మండల పరిషత్ కార్యాలయంలో ఏవో గా పనిచేస్తున్న దామోదర్ రెడ్డిని ఎంపీడీవో విజయలక్ష్మి, సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో ఏవో గా విధులు నిర్వహిస్తూ దామోదర్ రెడ్డి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేసి దామోదర్ రెడ్డి దంపతులను ఘనంగా శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడుతూ మెమొంటోలను అందజేశారు. అలాగే కార్యాలయ సిబ్బంది , మండల అధికారులు, దామోదర్ రెడ్డి తోటి ఉద్యోగులు హాజరై శాలువాలతో సత్కరించారు. పదవి విరమణ చేసిన దామోదర్ రెడ్డి ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం రేణుక, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, టైపిస్ట్ కూరపాటి రవీంద్రబాబు, జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

### బి ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో వ్యవసాయ సబ్సిడీ పనిముట్లు పంపిణీ

### అందరికీ అన్నం పెట్టే రైతన్న చల్లగా ఉండాలి

### -ఎమ్మెల్యే ఆదిమూలం

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 1:



వ్యవసాయంలో చోటు చేసుకుంటున్న మార్పుల విధానంలో యాంత్రికరణ పద్ధతులు రైతులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి భారతి అధ్యక్షతన ఎంపీడీవో త్రివిక్రమరావు ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంలో యాంత్రీకరణ పద్ధతులు ద్వారా పనిచేయుటకు పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రైతులకు మేలు చేకూర్చే విధంగా వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు, ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల కొనుగోలుపై 50% సబ్సిడీని అందిస్తుంది, ఇందులో ఎస్.ఎం.ఏ.ఎం పథకం ద్వారా మహిళా రైతులకు ప్రాధాన్యత ఇచ్చారు.సబ్సిడీతో పనిముట్లు పవర్ స్ప్రేయర్లు ద్వారా పురుగు మందులను పిచికారి చేయడానికి, భూమిని దున్నుటకు, ఇనుప నాగేళ్ళు , రోటవేటర్ లో ట్రాక్టర్లకు డిస్కులు ను మండలంలోని ప్రతి సచివాలయానికి ఒకటి చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులకు ఆర్థిక భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. తక్కువ సమయంలో రైతులు వ్యవసాయ పనులు కొనసాగించుటకువ్యవసాయ యంత్రాల సహాయంతో రైతులు తక్కువ సమయంలో వ్యవసాయ పనులన్నీ చేయగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సముద్రాల రవి నాయుడు, సీనియర్ నాయకుడు మునెయ్య నాయుడు, కందేరి కార్తీక్ నాయుడు, ముని చంద్ర నాయుడు, ఎక్స్ జెడ్పిటిసి వీర రాఘవులు, రామదాసు, చింతపూడి భూపయ్య , రామనాథం, గోపి, అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదుగా... రూ.24 లక్షలు సీసీ రోడ్లు ప్రారంభం

### పశువుల నీటి తొట్టి భూమి పూజ కార్యక్రమం

స్వర్ణసాగరం బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 1



బుచ్చి నాయుడు కండ్రిగ మండలంలో రూ.24 లక్షలతో నిర్మించిన 3 సీసీ రోడ్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కాంపాలెంలో రూ.3 లక్షలు, బి. ఎన్ కండ్రిగ బీసీ కాలనీ లో రూ.11.00 లక్షలు, పద్మావతి పురంలో రూ.10 లక్షలు వెచ్చించి మూడు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. వీటన్నింటినీ నేడు ప్రారంభోత్సవం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సముద్రాల రవి నాయుడు, ముని చంద్రనాయుడు,కార్తీక్ నాయుడు, ఎక్స్ జడ్పిటిసి వీర రాఘవులు, మునెయ్య నాయుడు, భూపయ్య రామనాథం, గోపి వెంకటరత్నం తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# గిరిజన కుటుంబాల మధ్య జనసేన నేత "బొబ్బేపల్లి జన్మదిన వేడుకలు"

### గిరిజనులకు భోజన వసతులు

ముత్తుకూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1



మండలంలోని దేవర దిబ్బ గిరిజన కాలనీలో మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమ న్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు తన జన్మదిన వేడుకలు జరు పుకున్నా రు. గిరిజనుల ఆనం దోత్సవాల మధ్య కేక్ కట్ చేసి వారికి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో పేద వర్గాలు గిరిజనుల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ధైర్యశాలి బొబ్బేపల్లి సురేష్ నాయుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని రాజకీయాలలో ఉన్నత స్థాయికి చేరాలన్నారుమహిళా విభాగం నుంచి సురేష్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీని నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం. అశోక్, తందూరి శ్రీహరి సుమన్ మస్తాన్ కిషోర్ గిరీష్ జనసైనికులు పాల్గొన్నారు

# మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయండి



### డి.ఆర్.డీ.ఏ పీడీ శోభన్ బాబు దిశా నిర్దేశం

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడులో మహిళల అభ్యున్నతే ధ్యేయంగా వెలుగు ఉద్యోగులు, సిబ్బంది, ఎన్యుమరేటర్స్ పనిచేయాలని డి.ఆర్.డీ.ఏ పీడీ శోభన్ బాబు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పిచ్చాటూరు వెలుగు కార్యక్రమానికి విచ్చేసిన పిడి శోభన్ బాబు ఎన్యుమరేటర్స్ కు జరుగుతున్న వార్షిక రుణ జీవనపాదుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదు మహిళా సంఘాలకు ఒక ఎన్యుమరేటర్ ఉన్నారని వారి ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు సంఘాలకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్యుమరేటర్స్ వారి పరిధిలోని సంఘాలలో లోటు పాట్లను గుర్తించి సరి చేయడంతో పాటు సంఘాలలోని సభ్యుల వివరాలను సర్వే చేసి వారికి ఇచ్చిన మొబైల్ యాప్ లో సమగ్రంగా పొందుపరస్తారన్నారు. తద్వారా మహిళల మధ్య ఆర్థిక అసమానతలను గుర్తించి వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి, మహిళల అభ్యున్నతికి సహకరిస్తారన్నారు.ఈ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయడానికి ఎన్యూమరేటర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పిడి శోభన్ బాబు వెల్లడించారు. ఎన్యుమరేటర్స్ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించడంతోపాటు వారి పరిధిలోని మహిళా సంఘాల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. అంతకు ముందు కీలపూడిలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయానికి పిడి శోభన్ బాబు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పీడీకి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం చంద్రకళ, సీసీలు సుబ్రహ్మణ్యం, రజిని, నాగేంద్ర రావు, విఓఏలు, సంఘ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ఉగాది అవార్డుల కార్యక్రమం

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1



. జీవన యోగ అలా ఆరోగ్య ట్రస్ట్ సోమవారం వర్ధమాన సమాజంలో నిర్వహించిన ఉగాది ప్రతిభా పురస్కారాలు ప్రతిష్టాత్మకంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అతిధులుగా రామాయణ మహేష్ నంద స్వామి. ఏ. జయ ప్రకాష్. యోగా గురు స్వప్న. శారదామని . ట్రస్ట్ నిర్వాహకులు ఎం.వి ప్రసన్నకుమార్ యోగా గురు రవీంద్ర. ఎన్ బలరామ నాయుడు. కోట సత్యం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి పురస్కారాలు అందజేశారు

# గిరిజనులు వాస్తవాలు గ్రహించాలి...గిరిజన నేత పొట్లూరి

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1

రాష్ట్రంలోయానాదులు అన్ని రంగాలలో అభివృద్ధి కి దూరంగా కూటికి గుడ్డకు గూటికి నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్న విషయాలు అందరికీ తెలిసిందే.ఆరోజులలో స్వర్గీయ వెన్నెలకంటి రాఘవయ్య పంతులు ఒక్కరే మన యానాదుల ను వొక్కతాటిమీద నడిపి అనేక గిరిజన కాలనీల ను ఏర్పాటు చేసి,జీవించడానికి పొలాలను,నివాసానికి గృహాలను నిర్మాణం చేయడంతో పాటు యానాథులను,ఎరుకల సుగాలీ లంబాడి కులాలను ఎస్ టి జాబితాలో చేర్పించడం తో పాటు మనపై ఇంగ్లాండ్ దొరలు రుద్దిన క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ రద్దు చేయించి సహాయం అందించారు.గిరిజన బాలబాలికలకు విద్యను అందించేందుకు నెల్లూరు నగరంలో తక్కర్ బాపా యానాది బాలుర హాస్టల్, జిల్లా కలెక్టర్ మలయప్ప న్ పేరుతోబాలికల హాస్టల్ ఏర్పాటు చేసి విద్యా దానం చేసినారు.అదే విధంగా గుంటూరు జిల్లాలో తిరివీధుల సాంబయ్య గారు హాస్టల్ లో చదువుకున్న ఎందరో ఉన్నత పదవులు పొంది సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించినారు.మరి ఈనాడు మనం ఎంతో మందిమి విద్య ద్వారా ఉన్నత ఉద్యోగాలు పొంది సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందినాము.యానాదుల లో చైతన్యం లేక పోవడం విద్య లో అభివృద్ధి లేకపోవడమే అని నా అభిప్రాయం. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ముత్తుకూరు,వెంకటాచలం,నెల్లూరు రూరల్,నెల్లూరు అర్బన్,ఇందుకూరుపేట,తోటపల్లి గూడూరు మరియు కోవూరు మండలాలలో 52 బాల సంస్కార సాయం బడులు గిరిజన బాల బాలికలకు సింహపురి వైద్య సేవా సమితి సహకారం తో జయ భారత్ హాస్పిటల్ వారి ఆధ్వర్యములో ఉచిత విద్యను అందిస్తున్నారు.త్వరలో బుచ్చి,కొడవలూరు మరియు విడవలూరు మండలాలలో కూడా కేంద్రాల ద్వారా గిరిజన బాల బాలికలకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారు.మనలో ఎంతో మంది ఉద్యోగస్తులు వున్నారు,ఒక్కొక్క ఉద్యోగి కానీ ఇద్దరు లేక ముగ్గురు కలిసివొక్క కాలనీలో బాల సంస్కార కేంద్రాన్ని ఏర్పాటు చేసి దానికి కావలసిన ఆర్థిక సహాయం అందిస్తే మన వారిలో విద్యను ప్రమోట్ చేయవచ్చు,తద్వారా వారిని చైతన్యవంతులుగా చేయడం ద్వారా సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించవచ్చు. విద్య ద్వారా సమాజంలో ఎలా జీవించాలో వారికి అవగాహన వస్తుంది.మనం చేయవలసినది ఒక్కటే వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలి .చదువు లేనందువలన ప్రభుత్వ పథకాలు వారికి తెలియక ఎవరో ఒకరిపై ఆధారపడి సహాయం పొందుతున్నారు.చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే తెలివి తేటలు లేక ,వడ్డీ వ్యాపారుల చేతివాటం వలన ఆర్థికంగా నలిగి పోతున్నారు.మరి యానాదుల కు తెలివితేటలు లేవా,వున్నాయి.వారి అవసరాలకు 5,10,20 రూపాయల వడ్డీకి రుణాలు తెచ్చుకోవడం వడ్డీలు కట్టలేక వారి స్వాధీనంలో వున్న స్థలాలు,పొలాలు,ఇండ్లు వడ్డీ వ్యాపారులకు విక్రయించి మరలా కాలవ కట్టలపై గుడిసెలలలో జీవనం.ఇది నేటి యానాదుల జీవనశైలి.ఇందుకు మనం అందరం ఎంతో సిగ్గు పడవలసిన విషయం.ఈ నాటి పరిస్థితులలో కూడా త్రాగు నీరులేని కరెంటు సౌకర్యం లేని గిరిజన కాలనీలు వున్నాయి ,కాలువ కట్టలపై గుడిసెల్లో,జీవనాధారం లేక చేపల చెరువుల వద్ద తోటలలో కాపలాదారులుగా జీవిస్తుంటే వారి పిల్లలకు చదువు ఎలా వస్తుంది.ఇటుక బట్టీలలో పని చేస్తూ సంవత్సరాల తరబడి వారి నివాసాలను వదిలి పిల్లా పాపలతో సహా ఇటుకబట్టీలలో వుంటే వారి పిల్లలకు చదువు ఎలా వస్తుంది.పిల్లలతో పాటు పెద్ద వారికి కూడా చదవడం,రాయడం రావాలి.ఇది ఎంతో శ్రమతో కూడిన పని,కానీ మన వంతు ప్రయత్నం మనం చేయాలి.యానాదుల లో చదువు తో పాటు సంపాదించిన దానిలో కొంత డబ్బు పొదుపు చేసే గుణాన్ని అభివృద్ధి చేయాలి.రాష్ట్రములోని ప్రతి జిల్లాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,మేధావులు వున్నారు.ఎవరికి వారుగా వారి వారి జిల్లాలలో,ప్రాంతాలలో వున్న దాతల సహకారంతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.మన జాతి అభివృద్ధికి మీ సలహాలు అభిప్రాయాలు కోరుతున్నాము.మనం ఒకరిని ఒకరు ప్రేమించుకుందాము,గౌరావించుకుందాము.తప్పులు ఉంటే క్షమించగలరు.జాతి ప్రయోజనాలకొరకు నేను దేనికైనా సిద్ధం.నేను ప్రస్తావించిన విషయాలు మీకు తెలుసు,మీకు తెలియదు అని నేను అనుకోవడం లేదు.ఎవరో ఒకరు మొదలు పెట్టాలి.మనం మాట్లాడుకుందాం విషయాలు తెలుసుకొని గిరిజన అభివృద్ధికి కృషి చేస్తామన్నారు

# "15 సంవత్సరాల నుంచి ' ముదిరాజుల ఆధ్వర్యంలో శ్రీముక్కంటమ్మకు "ఉగాది వేడుకలు"

### పాత్రికేయుల సమావేశంలో స్పష్టం చేసిన కోడూరు శివాలయం తలారి వీధి ముదిరాజులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1

మండలంలోని ప్రసిద్ధి చెందిన కోడూరు గ్రామ దేవత శ్రీ ముక్కంటమ్మ కుదాదాపు 15 సంవత్సరముల నుంచి కోడూరుశివాలయం తలారి వీధి ముదిరాజులు ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లుస్పష్టం చేశారు మంగళవారం ఆలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూతాము కోడూరు పంచాయతీ మజార గ్రామస్తులుభక్తులు సహాయ సహకారాలతో ఈ ఉగాది వేడుకలు గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు వారు పేర్కొన్నారు ఈ ఉగాది సందర్భంగా మరో వ్యక్తితాను సొంతంగా ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులుతీర్చుకున్నారని అది అతని వ్యక్తిగత విషయమనితెలిపారు.తాము నిర్వహించిన ఉగాది వేడుకలతో అతనికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు ఈ విషయమై ఓ చానల్లో వచ్చిన ప్రసారాన్ని వారు తీవ్రంగా ఖండించారు ముదిరాజులఆధ్వర్యంలో దాతలు భక్తుల నుంచి విరాళాలు సేకరించి ఈ ఉగాది వేడుకలు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చేస్తున్నట్లు తెలిపారుఈ సమావేశంలో దేవస్థానం అర్చకులు ముదిరాజ్ కుటుంబీకులు ఉన్నారు



# రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు శ్రీ అనంత్ అంబానీ లు జిల్లాకు రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలన

### ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్.,

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01

ప్రకాశం జిల్లా, పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈ నెల 2న గౌరవ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు శ్రీ అనంత్ అంబానీ తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపియస్ మరియు జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు.హెలిప్యాడ్ ప్రదేశం, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. చుట్టూ ఉన్న ప్రదేశమును డ్రోన్ కెమెరాతో జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ గారు వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్ నుంచి డయాస్ వరకు ఉన్న రూట్ ను, స్టాల్స్ ప్రదేశమును క్షుణ్ణంగా పరిశీలించి, మంత్రి గారి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారి ఆదేశించారు. మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశం లో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూమి పూజ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ASP (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య మరియు సిబ్బంది ఉన్నారు.



# క్రొత్త పెన్షన్లు మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01

పేద బడుగు బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు మరియు వితంతువులు వికలాంగుల కష్టాలను తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు పెన్షన్లు ఒక ప్రధాన సంక్షేమ పథకమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని 7వ సచివాలయం కాశిరెడ్డి కాలనీలో వార్డు సచివాలయ ఉద్యోగులతో కలసి ఇంటింటికి వెళ్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత పొందిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం కోటమీ ప్రభుత్వం వచ్చి 9 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయలేదని అర్హత కలిగిన లబ్ధిదారులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని ఆయన కొనియాడారు. కావున ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్లు మంజూరుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.డయాలసిస్ పెన్షన్ దారులకు అర్హత ప్రామాణికత విచారించి అర్హత కలిగిన డయాలసిస్ పెన్షన్లను దార్లకు వెంటనే న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు అడ్మిన్ సునీల్ కుమార్ మనోహర్ పద్మ లక్ష్మీ భూదేవి షంషీర్ స్థానిక నాయకులు అంజయ్య శ్రీను మురళి పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలను అంగన్వాడీకి పంపించండి:

### సర్పంచ్ మోహనప్రియ

ఏర్పేడు స్వర్ణసాగరం :-



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో ఈ రోజు సమగ్ర పిల్లల అభివృద్ధి సేవాసంస్థ పర్యవేక్షకులు గ్రామాన్ని సందర్శించారు.ఇటీవల సర్పంచ్గారు మిట్టఇండ్లు గిరిజన కాలనీలలో సందర్శించినపుడు అక్కడి ప్రజలు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామంలోని ఆంగన్వాడికి పిల్లలను పంపటానికి ఇబ్బందిగా ఉందని మిట్టఇండ్లలో మినీ అంగన్వాడి ఏర్పాటు చేయించమని కోరారు.ఈ విషయాన్ని సర్పంచ్ మోహనప్రియ మండలంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో అధికారులకు తెలియపరిచారు.అంగన్వాడీ పరిశీలనకై ఐసిడిఎస్ పర్యవేక్షకులు శ్రీదేవి గ్రామానికి విచ్చేసి పిల్లల తల్లిదండ్రులతో సమావేశమై ప్రస్తుతానికి మీ పిల్లలను గ్రామంలోనికి అంగన్వాడికి పంపించండని ఈ విషయాన్ని పై అధికారులకు తెలియపరుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహనప్రియ మాట్లాడుతూ మీరు మీ పిల్లలను మినీ అంగన్వాడి ఏర్పాటు చేసే వరకు గ్రామంలోని అంగన్వాడికి పంపించండని కోరారు.

# ఏర్పేడు మండలం ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలు నిర్మాణానికి వినతి



### జడ్పీటీసీ డా కావేరి తిరుమలయ్య

ఏర్పేడు స్వర్ణ సాగరం :-

శ్రీ కాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిలి సూచనల తో ఏర్పేడు మండలం జడ్పీటీసీ డా కావేరి తిరుమలయ్య ఈ రోజు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్ వెంకట నాగేంద్ర కుమార్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండలం లోని మొత్తం పాఠశాలలు వాటికి సంబంధించి వివిధ అవసరాలు అందులో ప్రత్యేకించి ప్రహరీ గోడల లేని పాఠశాలల గురించి వివరించారు. ప్రహరీ గోడలు లేని కారణంగా పాఠశాలల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి, అంతే కాకుండా పాఠశాల స్థలాలు ప్రైవేట్ కార్యక్రమాలు కు నిలయమవుతున్నాయని వివరించడం జరిగింది. ఏర్పేడు మండలంలోని ప్రహరీ గోడలు తక్షణమే అవసరమైన 15 పాఠశాలు జాబితా వాటికి సంబంధించిన ఫోటోలు కూడా డి ఇ ఓ కి అందజేశారు. డి ఇ ఓ సానుకలంగా స్పందించి సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ విభాగము ద్వారా అంచనాలు వేయించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిపాలన అనుమతులు కోసం పంపుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏర్పేడు మండలం ఏం ఇ ఓ 1 ప్రేమలత మరియు ఏం ఇ ఓ 2 దయాకర్ పాల్గొని డి ఇ ఓ గారికి పాఠశాలల వివరాలు తెలియజేశారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తి పై కేసు నమోదు

స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 01

డోర్నకల్ మండలం వేన్నారం గ్రామానికి చెందిన ఎస్ సి వర్గానికి చెందిన నరసయ్య (48) అనే వ్యక్తిని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన అంజయ్య, కులం పేట దూషించి ఇంటి మీదికి వెళ్లి దాడికి యత్నించినందుకు అతనిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడమైనదని, స్థానిక సీఐ బి. రాజేష్, ఒక ప్రకటనలో తెలిపారు

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

కొయ్యలగూడెం స్వర్ణసాగరం



ఈ రోజు కొయ్యలగూడెం టౌన్ లో ముస్లిం మైనారిటీ సెల్ మండల మాజీ అధ్యకులు.షేక్ వహాబ్ ఆధ్వర్యంలో వారి గృహం వద్ద వైఎస్ఆర్సీపీ నాయకులు ఇఫ్తార్ ఇందును ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి మన నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందరం కలసి మెలసి పార్టీ కోసం పని చేయాలని ముస్లింలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత వైయస్ఆర్ దే అని మైనారిటీలు అంతా జగన్ వెంటే ఉన్నామని వహభ్ అన్నారు,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ సీనియర్ నాయకుడు,కట్టా రాము,కొయ్యలగూడెం మండల ప్రచార కమిటి అధ్యక్షులు,డి ఆర్.శ్రీనివాస్,దిప్పకాయలపాడు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, బొనగిరి ఆశీర్వాదం,మరొక వార్డు సభ్యులు,ఐనపర్తి బంగారయ్య,పాస్టర్ ఎలీషా, వైయస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నిక్కరు నాగేశ్వరరావు,కట్టా ఉదయ్ కిరణ్ ఈశ్వర్ గౌడ్,సీనియర్ రాజకీయ నాయకులు వంకా నాగరాజు,విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి టిడిపి తోనే సాధ్యం టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య





పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 1.

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వెల్లడించారు. మంగళవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రజల శ్రేయస్సు లక్ష్యం గా, పేదల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు, విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పింఛన్ నగదు ఇంటింటికి వెళ్లి అంద జేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీని ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది



### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్

స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 01

ప్రతి పేదవారు సన్న బియ్యం తినాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం డోర్నకల్ మండలం లోని ములకలపల్లి,చిలుకోడు, గ్రామాలలో, ఉన్న రేషన్ షాపులలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులతో చర్చించి ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు పండుగ పూటే కాకుండా ప్రతిరోజు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుందని తెలిపారు. ఇంత మంచి పథకం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీష్, కాసం శేఖర్, స్థానిక రేషన్ షాప్ డీలర్లు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు

# డోర్నకల్ లో సన్న బియ్యం పంపిణి



స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 01

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని పలు వార్డులలో ఉన్న రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమేర్ జైన్, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశబోయిన కోటి లింగం, నాయకులు మాద శ్రీను, తాళ్లూరి హనుమ, మల్లం అనిల్, రెడ్డబోయిన శంకర్, ఖాదర్ బాబా, సొడం మహేష్, ఏపూరి రమణయ్య ,శీలం శ్రీను, వెంకటేశ్వర్లు,గుండాల భాస్కర్, శరత్, ఫరిద్, బోడ హరి,మున్నా, రామ కృష్ణ,రామారావు,యాకేయ్య,భద్రం, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

# మహిళల్లో మహారాణిగా గౌరవ డాక్టరేట్ అందుకున్న డి హసీనా జాన్

**ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమిక్ వారికి**

**ఆజన్మంత రుణపడి ఉంటా – డి హసీనా జాన్**

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 01



బాల్యం నుండి ఎంతో చురుగ్గా కల్చరల్ ప్రోగ్రామ్స్ మరియు గేమ్స్ లో రాణిస్తూ ఎన్నో అవార్డు రివార్డులను అందుకుని గత 35 సంవత్సరాలుగా విభిన్న పాత్రలు పోషిస్తూ ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితురాలుగా నిలిచిన ఏకైక మహిళ డి హసీనా జాన్, అంతటి ప్రతిభావంతురాలుకు ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు హొసూర్ తమిళనాడు వారు క్లరిష్ట ఫార్చ్యూన్ హోటల్ నందు అతిరథ మహారథుల సమక్షంలో డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హసీనా జాన్ మాట్లాడుతూ నటిగా రాణిస్తూ ఎన్నో సీరియల్స్ లో పాత్రలను పోషించి ప్రేక్షకులను మెప్పించడం బుల్లితెర, వెండితెర అభిమానులను సొంతం చేసుకుంటూ నటించడమే తన జీవిత లక్ష్యంగా కొనసాగిస్తూ జిల్లాలోని మొట్టమొదటి మహిళగా డాక్టరేట్ ను అందుకోవడం ఆనంద దాయకం అన్నారు. మరి ముఖ్యంగా 1995 నుండి నాటక రంగంలో అడుగుపెట్టి అలాగే అధ్యాపకురాలుగా పలు గుర్తింపు పొందిన విద్యాసంస్థలలో పనిచేసి ఎందరో విద్యార్థులకు మంచి బాటను అందించానన్నారు మహిళలు తమ యొక్క శక్తిని నిరూపించుకుంటేనే ఇటువంటి గొప్ప విశిష్టమైన అవార్డులు వెతుక్కుంటూ తమ దగ్గరికి వచ్చాయని అలాగే గుర్తింపు కూడా పొందుతామని తెలియజేశారు. ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమిక్ వారు ఎంతో విశిష్టత కలిగిన వారని గుర్తించి వారి యొక్క నైపుణ్యం సేవా గుణం ఆధ్యాత్మికం అన్ని రంగాలలో వారు నైపుణ్యత పొందిన వారైతేనే గుర్తించి డాక్టరేట్ ను అందజేస్తున్నారని, ఇక్కడికి వచ్చిన తరువాతే తెలుసుకున్నానని హసీనా జాన్ తమ యొక్క మాటల్లో తెలియజేశారు. ఇంతటి గొప్ప డాక్టరేట్ ను ఉగాది, రంజాన్, పర్వదినాన అందుకోవడం తాను చేసుకున్న పూర్వజన్మ ఫలముగా భావిస్తున్నానన్నారు. నా యొక్క విజయానికి వెన్నంటే ఉన్న ప్రకాష్ రాజ్, సుందర్ బాబు, కే ఎన్ రాజా, పాలాటి లక్ష్మి కులశేఖర్, భరద్వాజ్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వాసుపత్రిలో కాన్పు సురక్షితం ఖర్చు లేని వైద్యం .. రమాదేవి మగ శిశువుకు జన్మనిచ్చింది



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 1:–

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలోని మారు మూల ప్రాంతమైన జమ్ము గుండ్లపల్లి గ్రామంలో లోని రమాదేవి భర్త రామ్మూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీర్థం సోమవారం సాయంత్రం అక్కడికి చేరుకున్నారు డాక్టర్ అరుణ కుమార్ పరిశీలించి కాన్పు సమయం దగ్గర పడిందని రాత్రిలోనే కాన్పు అవకాశం ఉందని తెలియజేశారు అనంతరం చికిత్సలు నిర్వహించి మంగళవారం ఉదయం రమాదేవికి సురక్షితమైన కాన్పుతో మగ శిశువుకు జన్మనిచ్చింది మగ బిడ్డ పుట్టగానే తండ్రి రామ్మూర్తి సంతోషం వ్యక్తం చేశారు డాక్టర్ అరుణకుమార్ మాట్లాడుతూ తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీలకు ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు సురక్షితం ఖర్చులేని వైద్యం ప్రభుత్వం వారు అందిస్తున్నారు దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ సభ్యులు ముందుకు సాగేలా ఉండాలని అలాగే ఆ గ్రామాల పరిధిలో ఉన్న గర్భిణీలకు తెలియ చెప్పడం మంచిదని వారు కోరారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ అరుణ కుమార్ ఏఎన్ఎం కవిత ఆశవర్కర్ పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గం లో 17 కోట్ల రూపాయలతో పెన్షన్ పంపిణీ

**డాక్టర్ నెలవల విజయ శ్రీ**

తిరుపతి జిల్లా : సూళ్లూరుపేట మండలం ఉదయం ప్రతినిది మంగళవారం సూళ్లూరుపేట పట్టణం మన్నారు పోలూరు లోని పూసల కాలనీ నందు. సూళ్లూరుపేట శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ నెలవల విజయశ్రీ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే 3వేల రూపాయలు నుండి పెన్షన్ 4వేల రూపాయలు పెంచడం జరిగింది, వికలాంగులకు మూడు వేల రూపాయల పెన్షన్ నుండి 6000 కి పెంచడం జరిగింది అదేవిధంగా శాశ్వత వికలాంగులకు కిడ్నీ సంబంధిత పేషంట్లకు పదివేల రూపాయలు అందించడం జరుగుతుంది. ఒక్క సూళ్లూరుపేట నియోజకవర్గం లోని 17 కోట్ల రూపాయలతో ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని, ప్రభుత్వం ఎంత అప్పుల్లో ఉన్న, 1వ తేదీనే జీతాలు మరియు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు పచ్చ మాధవ నాయుడు, పిట్ల సుబ్రహ్మణ్యం,ఏజి కిషోర్, అలవల శ్రీనివాసులు, సురేష్ నాయుడు, మేడ సాయి నారాయణ, పాముూరు మునస్వామి, ప్రసాద్, మల్లి,చెంచురాం వీరితోపాటు కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల పిల్లల కోసం 'రాక్వర్త్' విద్యా భరోసా







**- బాలికలు, పేద పిల్లలకు ప్రాధాన్యత**

**- ఈ ఏడాది 22 మంది విద్యార్థులకు 15 లక్షల ఫీజు చెల్లింపు**

శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఏప్రిల్ 01, 2025:

శ్రీసిటీలోని రాక్వర్త్ సిస్టమ్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, కంపెనీ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను చాటుకుంటోంది. 1వ తరగతి నుంచి ఇంజనీరింగ్ విద్య వరకు విద్యా ఫీజులు (పుస్తకాలు, వాహనం ఫీజుతో సహా) పూర్తిగా చెల్లిస్తూ పిల్లల చదువులను ప్రోత్సహిస్తోంది. పరిశ్రమలో దిగువస్థాయి ఉద్యోగులకు, వారి సీనియారిటీ ఆధారంగా ఎంపిక చేసి, వారి పిల్లలకు చేయూత ఇస్తున్నారు. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ కుమార్, తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ట్రస్ట్ పేరిట గత నాలుగేండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మంగళవారం కంపెనీ ఆర్థిక వార్షిక దినోత్సవ పూజ సందర్భంగా, లబ్ధిదారుల కుటుంబాలకు విద్యా సహాయక పత్రాలను శైలేష్ కుమార్ సింగ్ అందజేశారు. 2025–26 విద్యా సంవత్సరానికి గాను 22 మంది పిల్లలకు 15 లక్షల రూపాయలను నేరుగా ఆయా విద్యా సంస్థలకు చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. కంపెనీ చొరవను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం రాక్వర్త్ నిబద్ధత నిజంగా అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీలోని ఇతర పరిశ్రమల యాజమాన్యాలు దీనిని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు సాగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంగా ఇప్పటివరకు 40 మంది పిల్లలకు 31 లక్షల రూపాయలు విద్యా పెట్టుబడి సాయాన్ని రాక్వర్త్ అందచేసింది. 2026 నాటికి 100 మంది పిల్లలకు ఈ సాయం పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.2011లో శ్రీసిటీలో ఏర్పాటైన రాక్వర్త్ పరిశ్రమలో అధునాతన, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఆఫీస్, ఎడ్యుకేషనల్, లేబొరేటరీ ఫర్నీచర్‌ను తయారు చేస్తారు. 2015లో IT%ఫర్నీచర్ కేటగిరీలో మేక్ ఇన్ ఇండియా అవార్డ్‌ను కంపెనీ అందుకుంది. ఇందులో 400 మంది పనిచేస్తుండగా, వారిలో 90 శాతం మంది స్థానిక మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వారు కావడం ప్రత్యేకం.

# శ్రీకాళహస్తి నియోజకవర్గం లో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిఐ కి వినతి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విచ్చలవిడిగా ప్రతి పల్లె లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి సిపిఐ నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ లైసెన్సు ఉన్నటువంటి బ్రాందీ షాపుల నుండి విచ్చలవిడిగా ప్రతి పల్లెకు మద్యం యదేచ్ఛగా విక్రయిస్తున్నారన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్ షాపులు నిర్వహిస్తే లైసెన్స్ లు రద్దు చేస్తామని, బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలను కూడా పెడచెవన పెట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికారంలో ఉన్నటువంటి కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో పచ్చని పల్లెటూర్లలో చిచ్చులు రేపుతో పేద మధ్యతరగతి ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నటువంటి బ్రాందీ షాపుల యాజమాన్యంపై కఠిన



చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని, బెల్ట్ షాపుల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యదేచ్ఛగా కల్తీ మద్యం విక్రయాలు బ్రాందీ షాపులు యాజమాన్యం ఆధ్వర్యంలో విక్రయాలు జరుగుతున్న స్థానిక ఎక్సైజ్ పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు బెల్ట్ షాపుల నుండి కూడా ప్రభుత్వానికి ఆదాయం తగ్గతాది అనుకుంటే ఎక్సైజ్ శాఖకు పర్మిషన్ ఇచ్చి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి డోర్ డెలివరీ ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి మరి ఎంతో ఆదాయం వస్తుందని ఎద్దేవా చేశారు ఇప్పటికైనా ఈ సమస్యపై ఎక్సైజ్ జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో బెల్ట్ షాపులు లేకుండా కల్తీ మద్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మించల శివకుమార్, శ్రీనివాసులు, ప్రజానాట్య మండల నాయకులు చారుశీల, గురవయ్య ఏఐటీయూసీ నాయకులు మురళి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

**–సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని వ్యతిరేకిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్ కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని, విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్ల సాధ్యమవుతుందని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి



కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని, అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేసినారు.

# "అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికొస్తే రాష్ట్రా వ్యాప్తంగా ఉద్యమలు..**

**కె. వై ప్రణయ్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

శంషాబాద్ ఏప్రిల్ 01 : తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజురుల ప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ లో ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి ఆర్.జిఐ ఏ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు నీరటి మల్లేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే వై ప్రణయ్ లు మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డి, ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజు రులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్ రెడ్డి, ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచింపజేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు అరెస్ట్ అయిన వారిలో సామెల్, పవన్ కుమార్, విజయ్ తదితరులు ఉన్నారు.

మీ కలం - సామాజిక స్పృహ బలం RNI No: APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





## వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు: కల్యాణ్ రామ్

“అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సినిమాలోని అమ్మ పాత్రకి విజయశాంతిగారు ఒప్పుకోవడం వల్లే నేను ఈ సినిమా చేశాను. అమ్మలను గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. మా సినిమాని అమ్మలందరికీ అంకితం ఇస్తున్నాం” అని హీరో కల్యాణ్ రామ్ అన్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్, సయీ మంజ్రేకర్ జోడీగా, విజయశాంతి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించిన ఈ సినిమాలోని ‘నాయాల్ది..’ అంటూ సాగే పాట లిరికల్ వీడియోను సోమవారం నరసరావుపేటలో రిలీజ్ చేశారు మేకర్స్. రఘురాం సాహిత్యం అందించిన ఈ పాటని నకాష్ అజీజ్, సోనీ కొమాండూరి పాడారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కల్యాణ్ రామ్ మాట్లాడుతూ%-%“ఈ వేడుక చూస్తుంటే పాట రిలీజ్‌లా లేదు.. ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సక్సెస్‌మీట్‌లా ఉంది” అన్నారు. “పల్నాటి పౌరుషం కల్యాణ్‌రామ్‌గారి క్యారెక్టర్‌లో కనిపిస్తుంది” అన్నారు ప్రదీప్ చిలుకూరి. “ఈ సాంగ్‌ను పల్నాడులో లాంచ్ చేయడం చాలా గర్వంగా ఉంది” అని అశోక్ వర్ధన్ చెప్పారు.

ఎన్టీఆర్.. సీఎం..సీఎం

ఈ పాట ఈవెంట్‌కి కల్యాణ్‌రామ్ వచ్చింది మొదలు ఎన్టీఆర్ సీఎం అంటూ అభిమానులు పెద్దగా నినాదాలు చేశారు. హీరో ఎన్టీఆర్ ఫ్లెక్సీని ప్రద ర్శిస్తూ సీఎం.. సీఎం.. అనే నినాదాలతో హెూరెత్తించారు.

## టాలెంట్‌తో పనిలేదు.. అలాంటి వాళ్లకే ఛాన్సులు ఇస్తున్నారు

టాలెంట్ ఎంత ఉన్నా సరే చిత్రపరిశ్రమలో రాణించడం చాలా కష్టమని ఢిల్లీ బ్యూటీ ‘పాయల్ రాజ్‌పుత్’ అన్నారు. దర్శకుడు అజయ్ భూపతి సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన ఈ బ్యూటీ హిట్ కొట్టింది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు వారికి దగ్గరైంది. ఈ మూవీ తర్వాత ఆమె వరుస సినిమాలు చేసినప్పటికీ ఏదీ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే, చాలారోజుల గ్యాప్ తర్వాత వచ్చిన ‘మంగళవారం’ సినిమాలో తన నటనతో విశ్వరూపం చూపింది. ఈ సినిమా భారీ విజయం అందుకోవడమే కాకుండా ఒక నటిగా ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. ‘మంగళవారం’లోని నటనకు గాను జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఉత్తమ నటిగా పాయల్ అవార్డ్ అందుకుంది. అయితే, ఈ సినిమా తర్వాత ఆమెకు భారీ ఛాన్సులు వస్తాయని అందరూ ఆశించారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఈ క్రమంలో తాజాగా ఇండస్ట్రీపై పాయల్ ఒక పోస్ట్ చేసింది. ఒక నటిగా రాణించడం అనేది అన్నింటికంటే చాలా కష్టంతో కూడుకున్న విషయం. ప్రతిరోజు కూడా అనిశ్చిత భారంతోనే మొదలౌతుంది. ఎందుకంటే నేను ప్రతిరోజూ ప్రతిభను కప్పివేసే నెపోటిజం (బంధుప్రీతి ), పక్షపాతంతో నిండి ఉన్న ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాను. నాకొక సందేహం ఉంది. నేను అంకితభావంతో ఎంతో కష్టపడుతున్నప్పటికీ వెలుగులు కనిపించడం లేదు. ఆధిపత్యం చెలాయించే ఈ ప్రపంచంలో నిజంగానే రాణించగలనా అనే సందేహం వస్తుంది. అవకాశాలు వచ్చినట్టే వచ్చే చేయి జారిపోతున్నాయి. కొందరు తమ ఇంటిపేరు ఉపయోగించుకొని ఛాన్సులు తెచ్చుకుంటే మరికొందరు సరైన ఏజెంట్స్ ద్వారా దక్కించుకుంటున్నారు. ఇలాంటివి నేను చాలా గమనించాను. ఇలాంటి ప్రదేశంలో నేను రాణించగలనా అనే సందేహం వస్తుంటుంది.’ అని పాయల్ అన్నారు. మంగళవారం (2023) తర్వాత పాయల్ రాజ్‌పూత్ మరో సినిమా నటించలేదు. అంతటి భారీ విజయాన్ని అందుకున్న ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి అంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో తెలుపుతున్నారు. కాస్త ఓపిక పడితే తప్పకుండా మంచి ఛాన్సులు వస్తాయని సోషల్‌మీడియా ద్వారా ఆమెకు చెబుతున్నారు. పాయల్ ట్వీట్‌ను తమ అభిమాన హీరోలు, దర్శకులకు ట్యాగ్ చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రిక్వెస్ట్ చేయడం విశేషం. అలా పాయల్‌పై తమ అభిమానాన్ని చాటుతున్నారు.





## పా.రంజిత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన అక్కినేని కోడలు!

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం (%ఎవ్‌బఝుఎ%) అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



## ఆ లిప్ లాక్ సీన్ వలన సిమ్రాన్ జీవితంలో బ్రేకప్ స్టోరీనా?

అందాల ముద్దుగుమ్మ సిమ్రాన్ సిమ్రాన్.. ఇప్పటి తరానికి తెలీదు కానీ.. అసలు ఒకప్పుడు సిమ్రాన్ అంటే సంచలనం. 90,2000ల దశకాల్లో సిమ్రాన్ అంటే అభిమానులు పిచ్చెక్కిపోయేవారు. హీరో ఎవరా అని కూడా ఆలోచించకుండా సిమ్రాన్ కోసమే ప్రేక్షకులు థియేటర్స్‌కి వెళ్లేవారు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు వంటి హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది సిమ్రాన్. సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు, కలిసుందాం రా వంటి హిట్ సినిమాలతో తెలుగులో తన స్థాయిని పెంచుకున్న సిమ్రాన్, కోలీవుడ్‌లోను స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. అయితే ఆమెకి సంబంధించి అనేక గాసిప్‌లు నెట్టింట హల్‌చల్ చేశాయి. సిమ్రాన్, ముందుగా విజయ్‌తో ప్రేమలో ఉందని, , ఆ తర్వాత రాజు సుందరం అనే కొరియోగ్రాఫర్‌తో రిలేషన్ పెట్టుకుందని, వారిద్దరి మధ్య సీక్రెట్ ఎంగేజ్‌మెంట్ కూడా జరిగిందని, కాకపోతే కొన్ని కారణాల వలన కొన్నాళ్లకే ముగిసిందని టాక్. అయితే సిమ్రాన్ రాజు సుందరంని చాలా గాఢంగా ప్రేమించింది కాని, తమ ప్రేమను పెళ్లిగా మార్చుకోలేపోయిందని అంటారు. అందుకు దీనిని కారణంగా కూడా చూపిస్తున్నారు. సిమ్రాన్ అప్పట్లో కమల్ హాసన్‌తో వరుస సినిమాల్లో నటించింది. బ్రహ్మచారి, పంచతంత్రం, పమ్మల్ కె.సంబంధం వంటి సినిమాల్లో నటించగా, ఆ సమయంలో కమల్ హాసన్‌తో కూడా రిలేషన్ షిప్ మెయింటైన్ చేసిందనే ప్రచారం నడిచింది. అయితే బ్రహ్మచారి అనే సినిమాలో కమల్ హాసన్‌తో లిప్‌లాక్ సీన్ చేయడం రాజు సుందరంతో ఆమె సంబంధాన్ని దెబ్బతీసిందని అప్పట్లో ఎన్నో వార్తలు వచ్చాయి. సిమ్రాన్‌ను కమల్‌కు దూరంగా ఉండాలని రాజ సుందరం ఆదేశించిన ఆమె కమల్‌తో క్లోజ్‌గా మూవ్ కావడంతోనే రాజ సుందరం బ్రేకప్ చెప్పినట్టు అప్పుడు జోరుగా ప్రచారం సాగింది. మరోవైపు కమల్ హాసన్, సారిక నుంచి విడిపోయిన తర్వాత సిమ్రాన్‌తో ప్రేమలో పడ్డారని, అయితే ఇద్దరి మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు రావడం వల్ల.. కమల్ హాసన్ తన ప్రేమను గౌతమీతో కంటిన్యూ చేశారనే ప్రచారం కూడా సాగింది. ఇక రాజ సుందరంతో బ్రేకప్ తర్వాత సిమ్రాన్ దీపక్ బగ్గా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో పలు షోలకు సిమ్రాన్ జడ్జీగా వ్యవహరిస్తున్నారు.